ChimataMusic.com

# అరె ఏమైందీ.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికొ ఎగిరిందీ!!

**చిత్రం: ఆరాధన** (1987)

**పాడినవారు:** S P **బాలు**, S **జానకి**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అరె ఏమైందీ..

అరె ఏమైందీ.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికొ ఎగిరిందీ!!

అది ఏమైందీ.. తన మనిషిని వెదుకుచు ఇక్కడొచ్చి వాలిందీ!!

కలగాని, కలయేదొ, కళ్ళెదుటే నిలిచిందీ..

అది నీలొ మమతను నిద్దురలేపింది.. ఆ ఆ అ ఆ ఆ అ

అరె ఏమైందీ.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికొ ఎగిరిందీ!!

అరె ఏమైందీ..

**చరణం 1:**

నింగివంగి నేలతోటీ నేస్తమేదో కోరిందీ

నేల పొంగి నింగికోసం పూలదోసిలిచ్చింది

పూలు నేను చూడలేదు, పూజలేవి చేయలేదు

నేలపైన కాళ్ళులేవు, నింగి వైపు చూపులేదు

కన్నెపిల్ల కళ్ళలోకి ఎన్నడైన చూశావో..

కానరాని గుండెలోకి కన్నుమేసి వచ్చావో..

అది దోచావో!!

లలలా లల లలలా

లలల లా లలలా లలలల లలలల

## చరణం 2:

బీడులోన వాన చినుకు పిచ్చిమొలక వేసింది

పాడలేని గొంతులోన, పాటా ఏదొ పలికింది

గుండె ఒక్కటున్న చాలు, గొంతు తానె పాడగలదు

మాటలన్ని దాచుకుంటే, పాట నీవు రాయగలవు

రాతరాని వాడి రాత దేవుడేమి రాసాడో??

చేతనైతె మార్చి చూడూ వీడు మారిపోతాడు!!

మనిషౌతాడూ!!

అరె ఏమైందీ.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికొ ఎగిరిందీ

అది ఏమైందీ.. తన మనిషిని వెదుకుచు ఇక్కడొచ్చి వాలిందీ

కలగాని, కలయేదొ, కళ్ళెదుటే నిలిచిందీ

అది నీలొ మమతను నిద్దురలేపింది..

అరె ఏమైందీ.. ఒక మనసుకు రెక్కలొచ్చి ఎక్కడికొ ఎగిరిందీ

అది ఏమైందీ!!